ఆఫీసుల్లోని మానావమానాలు ఇంట్లో
ఇల్లాలుమీద విరుచుక పడతాయి.....

# ★ తుపానుకు కారణం ★

★ నవుడూరి వెంకటరమణ ★

●



'తలుపు! తలుపూ!'

'.........'

'తలుపు! తలుపూ!'

'.........'

'తలుపు తియ్యవేం?'

'.........'

'వినపళ్లేదూ? చప్పున తలుపు తియ్యి.'

(లోనించి) 'వస్తున్నా...'

'...యింకా రాలేదు. ఏం చేస్తున్నావు?'

(తలుపుతీసి) 'బట్ట కట్టుకుంటు...'

'నోర్మూయ్, స్టుపిడ్'...ఒక్క విసురున వెళ్ళి యీజీచైరులో కూలపడ్డాడు. ముఖం చాలా సీరియస్‌గా పెట్టేసి జానకి ప్రశ్నలికి సమాధానం యివ్వటంలేదు.

'ఏమండీ, మళ్ళా కూర్చున్నారేం? స్నానానికి లేవరూ?'

'..............'

'నీళ్లు చల్లారి పోతున్నాయండి!'

'..............'

'పొద్దెక్కిపోయింది. భోంచేద్దురుకాని లేవండి.'

'..............'

'నా కాకలి వేస్తోందండి.'

'.........'

'నావల్ల యేం తప్పొచ్చిందండి?'

'.........'

'పొద్దున్న కాఫీ కాస్త ఆలస్యంగా యిచ్చేను. అంతేనా? యీమాత్రానికే యింత కోపం ఎందుకండి?'

'.........'

'ఇవాళ వేన్నీళ్లు పెట్టలేదనా? పొయ్యి మండలేదండి, కర్రలు తడిసి పోవటంచేత.'

'.........'

'పొద్దున్న తమలపాకు లివ్వ లేదనా?'

'.........'

'నిన్న చెప్పకుండా సినీమా కెళ్ళాననా?'

'.........'

'పండుగకి మావాళ్ళికింటి కెళ్తానన్నాననా? పోనీ మానేస్తానండి. భోజనానికి రండి.

'.........'

'నావల్ల తప్పేనండి. క్షమించండి. లేవండి అన్నానికి.'

'.........'

'తప్పయిందని ఒప్పుకున్నానుకదండి. లేవండి.'

'ఒప్పుకున్నావా ?'

'ఆ.'

'ఒప్పుకున్నావు కదూ?'

'ఆ. ఒప్పుకున్నా. భోజనానికి లేవండి మరి.'

'తప్పేందుకు చేశావు ?'

'నేనేమి తప్పుచేశానండి, నన్నిలా ఏడిపిస్తారు ? నావల్ల తప్పేమిటో చెప్పకుండానే బాధ పెడ్తే ఎలా ?'

'తప్పేమిటో తెలియదూ ? నీవు చేసిన తప్పు నువ్వు యెరగవు. నేను చెప్పాలి కదూ?'

(యేడుపు మొగం పెట్టి) 'మీ చికాకు చూచి నావల్లే తప్పు జరిగి అందువల్ల మీరు భోజనానికి రాలేదని అనుకుని నావల్ల తప్పు జరిగిందన్నా నంతే. కాని యదార్థంగా నావల్ల యేం తప్పయిందో నే నెరగను.'

'నీవల్లేమీ తప్పులేదు, ప్రతీవిషయం నీమీదెందుకు పెట్టుకుంటావు ? నాలో యేమార్పు కనిపించినా నీ ప్రవర్తనే దానికి కారణం అనుకుంటావెందుకు ? పురుషుడు ప్రపంచంలో ప్రవేశించి తన వృత్తి వ్యాపారాల్లో అనేక మానావమానాలు పొందుతాడు. వాటివల్ల అతని జీవితప్రకృతిలో అనేకమైన మార్పులు కలుగు తుంటాయి. వాటిని అతడు ధైర్యంగా ఎదుర్కొన్నప్పుడే జన్మ సార్థకమవుతుంది. ఆ బాధలన్నీ నీవల్లనే అనుకోవటం పొరపాటు. వెర్రిదానా! యివాళ ఆఫీసులో దొర నన్ను అనవసరంగా దురభిప్రాయపడి దూషించాడు. ఆ అవమానం నా మెదడులో పని చేస్తూండటంచేత నీ ప్రశ్నలకి సమాధానం చెప్పలేకపోయా.'

'నాకా గొడవలన్నీ ఏం తెలుసండీ ? నావల్ల పొరపాటుచేతనే మీకు కోపం వచ్చి నాతో మాట్లాడటం మానేశారనుకున్నా' అంది కళ్ళు తుడుచుకుంటూ.




# కేశములు

అందమయిన కేశములు వంశపారంపర్యముగా రావచ్చును. అయితే ఎక్కువగా కేశవర్ధిని వలనను మరియు చిన్నతనములో తీసికొన్న శ్రద్ధవలనను కేశ సౌభాగ్యము శాశ్వతముగా నుండగలదు. చిన్నతనములోనే కేశవర్ధినితో కేశముల ఆరోగ్యమునకు పునాది వేయుడు; మీ పిల్లలకు అకాలములో నెరయుట, బట్టతల లేర్పడుట తప్పించుడు.

బలహీనములైన చేతులలో కండరములను వృద్ధిచేయగలుగునట్లు బొత్తిగా వెంట్రుకలే లేని తలలలో సైతము కేశవర్ధినితో కేశములు వృద్ధిచేయ వచ్చును.

మీపిల్లలకు మంచి అందమైన కేశములు పెంచగల మార్గమున్నపుడు ఇతరుల పిల్లలను చూచి అసూయపడెదరేల ? మీబిడ్డ శిరోజముల విషయమై అశ్రద్ధచేసి శిక్షింపకుడు.

# కేశవర్ధిని

ఆమెకు ప్రతిదినమును దీర్ఘమై అందమైన కుంతలముల నిచ్చుటకు వాడుడు.

కేశవర్ధిని అ. 12. కేశవర్ధిని షాంపూ అ. 12.
ప్యాకింగు, పోస్టేజి అధికము.

వర్తకులందరివద్దను దొరకును లేక

## సౌత్ యిండియా కెమికల్స్,

ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు.